గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No. N. 45 — హైదరాబాదు—దక్కన్. — REGISTERED No. M. 2189

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర కార్తీక బ॥ ౭ బుధవారము (౧౬ నవంబరు ౧౯౨౭) { సంచిక ౫౩

వెలువడినది ! — త్వరపడుడు !

రెడ్డికుల నిర్ణయచంద్రిక

రెడ్లు క్షత్రియులని సప్రమాణముగా నిరూపించు నుత్తమ గ్రంథము. అనేక పండితులు సదభిప్రాయమిచ్చియున్నారు. ప్రతి రెడ్డియే కాక ప్రతియాంధ్రుడును చారిత్రిక దృష్టితో చదువదగిన గ్రంథము.

౧౭౦ పుటలు ... ... ఉత్తమ కాగితములపై ముద్రింపబడినది.

రెండు పటములు ... ... ఆర్టు కాగితములపై ముద్రింపబడినవి.

బ్ర॥ మహాముని కావ్యకంఠ గణపతిశాస్త్రిగారు

౧౬ పుటల యుపోద్ఘాతము వ్రాసియున్నారు.

వెల ౧ రూ ౮ అ మాత్రమే.

దొరకు స్థలము—

మేనేజర్ గోలకొండ పత్రికా కార్యాలయము.

తూపు బజారు, హైదరాబాదు దక్కన్.

అధికప్రసంగాలు

రాయలు కమిషను అధ్యక్షులగు జానుసైమను గారిని చూడగ గాడ్స్వర్తిగారు జ్ఞాపకమునకు వచ్చుచున్నారు. క్లైవుగారు బ్రిటిషు రాజ్యమునకు హిందూస్థానములో పునాదివేసి కీర్తి గాంచియుండిరి. ఇపుడు సైమను గారు నూతన బ్రిటిషు పరిపాలనావశ్యకత బలపరచెదరు కాబోలు.

* * * * *

రాయలు కమిషను మంచిముహూర్తములో ప్రకటింపబడలేదు. అందుచే పల్లవారి నెదసనముచే పోయినది. ఇకముందైన మనవారు ప్రతికార్యము చేయుటకు పూర్వము తిథివార నక్షత్రములను వర్జ్యమును జూచెదరు కాబోలు.

* * * * *

వాయసులందరును రాయలు కమిషను గూర్చి మాటలాడిరి. దీనిస్వభావము తుదిగల కుంటా లేదో చూడవలసి యున్నది.

* * * * *

మద్రాసులో హైదరాబాదు వార్తలు సమ్మతించు సంఘమొకటి కలదని ఒక పత్రికలో నున్నది. దానికి కారణము నొకానొక హైదరాబాదు కాలేజికి ఒక నాటకము గూర్చి పోవగ కొందరు నిజమని భ్రమించి నాటకమునకు వెళ్ళినారట. కాని పత్రికలో వర్ణింపబడినట్లు ఆ నాటకం కానరాలేదట. పాపం అవి లేఖరి నాటకాన్ని వ్యాపారులు తమ సరకుల గూర్చి ప్రకటించినట్లు, వైద్యులు తమ ఔషధముల పొగడినట్లు వర్ణించినాడేమో?

* * * * *

ఒక హిందూస్థానములోనే భార్య భర్త పేరును, భర్త భార్యపేరును చెప్పుటలేదని ఇంతవరకనుకొనుచుండిరి. కాని జుల్యులాండులో కూడ ఇదే పద్ధతి కలదట. ఆదేశంలో పాశ్చాత్య నాగరికత వ్యాపింపకుండ నెప్పుడు.

* * * * *

పురుషునికి తన జీవితములో శృంగారించుటకై వ్యవధి సరిపోదు. కాలము రెండు సంవత్సరములని ఒక పండితుని అభిప్రాయము. కాని యీ పండితుడు స్త్రీల గూర్చి వ్రాసిన వారి ఆయుఃపరిమితిలో అర్ధభాగము శృంగారము కొరకు అని భావించువాడు. ఇపుడు వారి జీవితము యొక్క మూడు భాగములు శృంగారించుకొనుట యందే వ్యయమగుచున్నవి.

* * * * *

సి. యస్. రంగఅయ్యరుగారు మాయాదేవి "భారత మాత"కు జవాబుగ "భారతపిత" అనునొక గ్రంథము వ్రాసియున్నారు. అది త్వరలో అందను నగరమున ముద్రింపబడి వెలువడగలదు. అయ్యరుగారి గ్రంథమున ప్రథమాధ్యాయము "జాతి అపవాదము" అని కలదట.

* * * * *

అసెంబ్లీ సభ్యులకు అయ్యరుగారు మొదటి నుండి తుదివరకు మాయాదేవి వ్రాసిన విషయాలు బాగుగా విమర్శించినారట. ఏవిషయమును విడువలేదట. అందుచే మాయాదేవికి ఇంగ్లండునందు లభించిన అఖండ గౌరవమునకు లోటుకలుగును గదా. పాపము ఆమెను తోడ్పడినవారి ప్రయత్నము కూడ నిష్ఫలమయినదనియే చెప్పవచ్చును.

* * * * *

"ఒకరికే ముక్కిడి, అందులో దగ్గుపడిశెం" అన్నట్లు కాంగ్రెసు కార్యనిర్వాహక సభవారు కలకత్తా నగరమున హిందూముస్లిం తగవుల నివారించుటకై యేదో తీర్మానించిరి. కాని హిందూసభ వారిది సరికాదని ఆక్షేపించిరి. ప్రజలు వారిగావక కష్టముల పాలై తుదకు యేదో మార్గమునకు వచ్చుటకు ప్రయత్నింప ఆ మార్గము సుకరము మయినది కాదని కొందరు ఆక్షేపించుచుందురు.

ఆక్షేపించుటయే గాక, ఆటంకములు గూడ కల్పించుచుందురు.

రాయల్ కమిషన్ పై దేశాభిప్రాయము

నాయకుల అభిప్రాయములు

డాక్టరు బిసెంటు గారు

తను పూర్వ వర్తనమున కనుగుణముగా పార్లమెంటు శాసనముద్వారా భారతమాత హస్తములకు శృంఖలములను తగిలించుటకు నూతన ప్రయత్నము చేయుచున్నామని బ్రిటిషు దేశీయులగు ప్రాస్పభావులు (కన్సర్వేటివ్సు) గుంపుకు ధ్వానము గావించిరి. దీనికి ప్రత్యుత్తరముగా సంయుక్త భారతము శంఖ ధ్వాన మొనరింపవలదా? దేశమాతను సంరక్షించుటకు ఔదార్యము నిరుపయోగము. స్థిరముగను నిరంతరముగను తీవ్రముగను భారతీయులందరు ఏకీభవించి పని చేసినచేగాని దేశమాతను రక్షింపజాలరు

ఇపుడు నియమింపబడిన సంఘమునందలి సభ్యులు అర్హులను అధ్యక్షుడును న్యాయవాదియుగూడ "మీరు ఫలానా" అని చెప్పబడవలసిన వారేయైరి వీరు "నిష్పాక్షిక మనుష్యులు" వారిలో నెవరును భారతీయుల సేవకరు. భారతీయు లెవరును వారి సేవకరు. వారిపూర్వ హృదయముల నుండియే నూతన సంస్కారములు కలుగవలెను

ఓ బ్రిటనువారా! బ్రిటిషు పార్లమెంటుసభ్యులారా!

మీ విజయ స్వాతంత్ర్యముల కొరకే భారత యోధులు ప్రాణముల నర్పించిరి. వారు మీ అధికారమును కాపాడిరి. స్వాతంత్ర్యమును మీరను జన్మహక్కుగ నేము దానిని బడయగోరెదము. స్వాతంత్ర్య సమరము పవిత్రమును ధర్మయుతమునై యున్నది. స్వాతంత్ర్యము లభించువరకును మేము సమరమును విరమింపము. మీ నిరాదరణను మేము తిరస్కరించెదము. మీ స్వర్ణ శృంఖలములను మేము కోరము. విచారణ సంఘమునందు భారతీయులను నియమింపక పోవుటకు పార్లమెంటుకు నైతికమగు స్వాతంత్ర్యమేమియును లేదు. మే మీ సంఘమును బహిష్కరించిన మాకు నష్టము కలిగింప బయలుదేరి పైగా బర్కెనుహెడుగారు బెదరించుట యొకటియా? వారేవా!

వంగరాష్ట్ర నాయకుల ప్రకటన

జె. ఎం. సెనుగుప్త, మౌలానా అబ్దుల్ కలాం ఆజాదు, సుభాష చంద్రబోసు, సత్యేంద్రనాథ మిత్ర, టి. సి. గోస్వామి, ఎస్. సి. బోసు, పి. కె. చక్రవర్తి, నళినీరంజన సర్కారు, జె. ఎమ్ మిత్ర, అఖిలచంద్రదత్, మహమ్మదు అక్రం, శంకరరాయి, అనుకేంద్రనాథ ఛటర్జీ, ఏ. కె. గుప్త గార్ల సంతకములతో ఈ ప్రకటనము గావింపబడెను.

ఈ సంఘమున భారతీయులను కొందరినిగూడ నియమించినను యిది జాతీయవాదుల ఆమోదమును బడయజాలదు. ఈ దేశమున వివేకముగల యే పక్షముగూడ దాని నామోదింప జాలదనియే మేమూహించెదము. ఈ కాలమున సంఘమువారి సంచారము ప్రహసనప్రాయ ఘటనలని దేశీయులందరును దా-

ని పూర్తిగా బహిష్కరింప వలెననియే మేము సూచించుచున్నాము. మన మెంత మాత్రమును లొంగగూడదు. రాజకీయ ఖయిదీలను గూర్చిన రహస్యము లన్నియును బెల్లడియైనను గూడ వారిని వదలుటను గూర్చి దొరతనమువారు ఆలోచించుటలేదు. ఈ విషయమునుగూడ భారతీయుల అభిప్రాయమును వారు తృణీకరించిరి

మనదేశము కడు ప్రాచీనమైనది. మనదేశ చరిత్రయు మన నాగరికతయు అనాద్యనంతములు. మనము చిరకాలమునుండి చాలకష్టముల పాలగుచుంటిమి. పెక్కు కష్టములలో నిలువగలిగి భారతదేశ మెన్నటికిని అంతరింపదు

సర్ అబ్దుర్ రహీంగారు

భారతదేశపు రాజ్యాంగ నిర్మాణము ఏ విధమున నుండవలసినది నిర్ణయించు బాధ్యత ఆంగ్లేయులకు మాత్రమే యుండవలయుననియు భారతీయుల కుండకూడదనియు బాల్డ్విను ప్రభుత్వమువారొక క్రొత్త సిద్ధాంతమును ప్రతిపాదించిరి. ఇది సంస్కరణ నిర్మాతల ఉద్దేశమునకే భంగకరముగ నున్నదని చెప్పవచ్చును. ఆ సెనట్లు గాని కోఆప్టెడు మెంబర్లు నిజముగ ఏమి పని చేయజాలరని నేను ఇస్లింగుటను కమిటి సభ్యుడుగ నున్నపుడు బాగుగ తెలిసికొంటిని. భారత దేశమున రాజకీయముగను సాంఘికముగను ఎన్నియో విభేదము లున్నను రాయలు కమిషను సభ్యులుగ కనీసము ౫ మంది భారతీయులు నియమింపబడి యుండవలెను. ఒక గొప్ప పొరపాటు జరిగినది ఇప్పటికైనను పార్లమెంటువారు ఈ అక్రమమును అంగీకరింపక, బ్రిటిషు భారత దేశముల మైత్రికి భంగకరమగు భారత ప్రాతినిధ్యము లేని ఈ కమిషనును నిరాకరించెదరని నమ్ముచున్నాను.

సర్ తేజ్ బహాదురు సప్రూగారు

బాల్డ్విను ప్రభుత్వమువారు నియమించిన ఈ రాయలు కమీషను నేను ఎంత మాత్రము అంగీకరింపజాలను. ఈ కమీషనుకుగూడ తోడ్పడువారు కొందరుండ వచ్చును. కేవలము బ్రిటిషు సభ్యులతో కూడిన రాయలు కమీషనువల్ల భారతీయులకు ఎట్టి లాభము కలుగదు, భారతీయులు కమీషను సభ్యులుగ నియమింపబడకుండుటచే భారతీయులయందు తీవ్రమగు అశాంతి ఏర్పడగలదు. కమీషనును బహిష్కరింప వలయునని తీర్మానించి కొనవలసినందులకు చింతిల్లుచున్నాను.

జిన్నాగారు

౩౦ కోట్ల భారతీయులకు సంబంధించిన ప్రభుత్వము ఏవిధమున నుండవలసినదని నిర్ణయించినప్పుడు, భారతీయులు లేని కమీషను నియమింపబడుట ఆశ్చర్యకరమగు విషయము. ఇదిగొప్ప సందిగ్ధ సమయము. అన్ని పక్షములవారు, అన్ని తెగలవారు చేతులుకలిపి పనిచేయవలసిన సమయము వచ్చినది.

లాలా లజపతి రాయిగారు

భారతీయులను రాయలు కమిషనునందు చేర్చకుండుటకు కారణములు రాజప్రతినిధి తెలిపినవికావని అందరికి తెలియును. రాయలు కమిషనువల్ల భారతదేశపు సమస్య పరిష్కారము కాదు. ఐర్లండు సమస్య పరిష్కరింపబడిన విధమునకే భారతవాసుల వల్లను రాజ సభలవల్లను పని జరుగవలెను. భారతదేశము మన స్వశక్తిపై ఆధారపడి యుండవలెను.

సర్ అలీ ఇమాంసా॥

భారతీయులు రాయలు కమిషనునందు నియమింపబడకుండుటవలన బ్రిటిషు ఇంపీరియలిజం బలపడుచుండుటయును, సామ్రాజ్యమునందు భారత దేశమునకు గల గౌరవమునకు విఘాతముగ నున్నది. కనుక భారతీయులు చేయదగినది యొకటే వారు ఏకముగ కమిషనును బహిష్కరింప వలయును. దేశమునకు కలిగిన అవమానము తొలగునట్లు ఈ బహిష్కారము నిలిచి యుండవలయును."

డాక్టరు అన్సారీ గారు

ఈ రాయలు కమిషను ప్రయత్నమును విరమించి కొంచెము ఓపిక కొన్నదినము చేర్పరచి ఉభయ బ్రిటిషు భారత దేశముల ప్రతినిధుల సామాన్యాభిప్రాయము ననుసరించి యీ మంత్రికి సూచింప దగునని నేను రాజప్రతినిధిని కోరెదను. నేను బ్రిటిషుమంత్రి వర్గమునకును ఇండియా దొరతనమునకు ఒక ఇంకను దొరతనమునకును భారతీయులకును మరియొక పక్షము తీవ్రములగు భిన్నాభిప్రాయములు కలిగియున్నవి గాన దేశీయులిపుడు సర్వ విషయముల సంఘమును బహిష్కరింప గలరని నేను తలచుచున్నాను.

రామానంద చటర్జీగారు

సంఘమును తప్పక బహిష్కరింప వలెను. మనదేశమును లోబరచుకొని త్రొక్కిపెట్టుట వలన రాజకీయముగను ఆర్థికముగను గూడ బ్రిటిషువారికంతకును చాల లాభము కలిగినది కావున వారిలో మిక్కిలి మంది మన దేశమును త్రొక్కిపెట్ట వలెననియే కోరుచుందురు పార్లమెంటు సభ్యుల భావముగూడ నిదియే. ఈ సంఘసభ్యులుగూడ నితెగవారేగాని మనకు స్వాతంత్ర్యము నొసంగగోరు అత్యల్ప సంఖ్యాకులలో చేరినవారు కారు కావున నీసంఘము నిష్పాక్షికము కాదు

బిపిను చంద్రపాలుగారు

ఇదియొక కమిటీ మన రాజనీతిజ్ఞులను ప్రేమింపజేయుటకై వారియుక్తి యైనప్పటికి దీనిని పూర్తిగా బహిష్కరింప వలెను.

శ్రీనివాసయ్యంగారు

ఇట్టి సంఘమును నియమించుట యందలి అర్థమేమి? మన స్వరాజ్యపు హక్కును నిరాకరించుట

దీనివలన వారియొక్క నిశ్చితాభిప్రాయము వెల్లడియగుటయే గాక ప్రభుత్వము వారిని తీవ్రముగ నెదుర్కొనుటకు మన కవకాశము కలిగెను. సాంఘిక రాజకీయ విభేదములన్నియు అంతరించవలెను. కాంగ్రెసు వారును మనయు మన రాజకీయవిధానము నేర్పరచుకొని, రాజకీయ పక్షములన్నింటికిని ఐకమత్యము చేకూరుటకు సమిష్టిసభను (రౌండు టేబిలు కాన్ఫరెన్సు) లేక కన్వెంషను పార్లమెంటును సమావేశ పరుచవలెను. "కుప్ప పట్టియున్న మనదేశ సాంకెళ్లను శాశ్వతముగ పగులగొట్టవలెనా లేక వేరొకసారి గట్టిగ బిగించుటకు అవకాశమొసంగెదమా?" అని అయ్యంగారు హెచ్చరించుచున్నారు.

టిం. ప్రకాశంపంతులుగారు

బ్రిటిషు ప్రభుత్వము అనుమానించి అనుమానించి చివరకు రాజకీయ సాంఘిక విద్వేషములు ప్రబలియున్న యీ సమయమే మంచిదనుగ తలంచి తన చిత్తము వచ్చిన షరతుల నంగీకరింప జూచెను. భారత జాతీయత అడుగంటలేదు. ఎన్నటికి అడుగంటదని బ్రిటిషువారికి నచ్చచెప్పనట్లు అన్ని పక్షముల వారు చేయుటకు దైవము తప్పక తోడ్పడును. సంఘమును బహిష్కరించుటకు అన్ని పక్షములవారు తోడ్పడెదరని నేను నమ్ముచున్నాను.

హాజి అజ్మలు ఖానుగారు

అన్ని పక్షములవారు తమ భేదములను మరచిపోయి సంఘమునకు సహాయము జేయుటకొరకు వర్తింపుము వీలు లేదని ఏకగ్రీవముగ ప్రకటించుచుందని నమ్ముచున్నాను. భారత ప్రజల గౌరవమును కాపాడుటకు దియొక్కటే మార్గము.

పత్రికాభిప్రాయములు

ఆంధ్ర పత్రిక

వైస్రాయి పత్రికాభిప్రాయము, బ్రిటిషు ప్రభుత్వాభిప్రాయము వ్యక్తపరచు చుండునవియు, అంతచే ఫలితము విపరీతముగనే జరుగ గలదనియు, అప్పుడే సూచించియుంటిమి. ప్రజల మనస్సుల విభేదములు, కలతలను మరింత పెరుగుచున్నవి. ఇట్టి సందర్భమున ఎల్లరేకమయి, తన నిశ్చయమును వెల్లడించి, సత్వర స్వరాజ్య సంపాదనకై తదేక దీక్షతో కృషి సలుపుటయే కర్తవ్యము. ఇట్టి వానివలన భారతీయుల యంగీకారము లేనిదే, వారి గౌరవమునకు గాని, దేశగౌరవమునకు గాని ఏమాత్రము తగినదియుండదు. ఇట్టి సందిగ్ధ సమయమున నాయకులు ప్రజలను నడుపు విధము పైననే దేశపు భావిభాగ్యోదయము ఆధారపడి యుండును. సమయమునకు తగిన వాక్చక్యమును భారత భూమి గాంచుగాక!

కృష్ణా పత్రిక

ఇంగ్లాండు చెప్పుడైన బుద్ధి పూర్వకముగ హిందూదేశమునకు స్వరాజ్యమిచ్చునని అనుకొనుటకంటె అశ్రద్ధ ఐరవనము మరి యొకటి యుండబోదు. హిందూదేశ విషయములను లేదు. లిబరల్, కన్సర్వేటివు పక్షములన్నియు నొక్కటే. దీనిని బహిష్కరించక తప్పదని శ్రీ శ్రీనివాసయ్యంగారు యుక్తకంఠముతో పలుకుచున్నారు. ఈ మాట చివర వరకు ఉండునో లేదో సంశయాస్పదము. ఈ సందర్భమున ఐక్యాలు సంధాన మవశ్యకర్తవ్యమని ఎల్లరంగీకరించపక తప్పదు. మద్రాసులో గూడ కాంగ్రెసు విషయమును గూలంకషముగ జర్చించి పరమ కర్తవ్యమును నిర్ణయించుగాక!

ఫార్వర్డు

ఈ సంఘము నంటరాదు, మీతో మాకు పని లేదు. మీ అధికారమును చిల్లిగవ్వకైనను విలువజేయము, మీ బంధము విదగొట్టుకొనుటకు మాకుశక్తి లేక పోవచ్చును. కాని గౌరవనీయులగు మా యువకులను జెయిళ్ళలోకి త్రోసి అనంతము మేలుకొరకే జేయుచున్నామను మీ బూటకపు పలుకులను వినము. మీ కిష్టమున్నచో మమ్ము త్రోసుకొనుడు. అట్లుచేయుచు మా అర్థిక విషయముల చక్కబెట్టుచున్నామనవలదు. ఇష్టమున్నచో మమ్ము చంపివేయుడు. అంతేకాని జీవిత మార్గమును చూపించుచున్నామనవలదు.

ట్రిబ్యూను

రాయల్ కమిషను నెంతమాత్ర మంగీకరింపరాదు. భారతదేశము దానితో సెట్టిప్రక్కనయుంచుకొనరాదు. భారత దేశాభిమానులను యింతకుమించిన అవమానముండబోదు. భారతీయుల యాత్మగౌరవము పూర్తిగ అడుగంటలేదు. ఈ అవమానమునకు తగిన జవాబొసంగవలెను.

ఇండియను నేషనల్ హెరాల్డు

రాజకీయాభివృద్ధి విషయమున భారత దేశార్హతను గూర్చి నిర్ణయించుటకు బ్రిటిషు పార్లమెంటున కధికారము గలదని మే మెన్నడును అంగీకరించియుండలేదు. టోరీ ప్రభుత్వమునందు విశ్వాసముండిన వారును, వారివద్ద వరములు పొందగలమను ఆశయాసతో దేశముయొక్క స్వయం నిర్ణయాధికారమును త్యజింప సిద్ధముగ నుండిన బుద్ధిహీనులుకూడ యిప్పుడు సంఘము పట్ల ఆదరణ సహాయనిరాకరణ పద్ధతి నవలంబించుట అవసరమని గుర్తింపగలరు. నేను ప్రకటింపబడిన అనర్హపు బ్రిటీషు ప్రతినిధులతో కలసి చర్చించుటకు భారతీయులకు గల హక్కును నిరసించుటకిదియే తగిన జవాబు. మొదటినుండియు భారత దేశము విసర్జించును గాక.

లీడరు

ఇంత కాలమునుండి యెదురు జూచుచుండిన రాయలు కమిషను నియామకము ఇండియాకు అవమానకరముగను గూడ నున్నది. భారత దేశాభిప్రాయమును, భారతదేశ విజ్ఞానమును, భారతీయాత్మ గౌరవమును నిర్లక్ష్యముజేయ తలపెట్టబడినది. ఈ సంఘమునందు మాకు విశ్వాసము లేదని ప్రకటించుచున్నాము.

పయొనీయరు

సంఘమునందు అధ్యక్షుడు తప్ప యితరు లెవ్వరును బ్రిటిషు ప్రజాహిత విషయములందు యెక్కువగ పాల్గొనినవారు లేరు. కాన సంఘము ఏకగ్రీవముగ ఆమోదింపబడ జాలదు.

స్టేట్సుమన్

సంఘమును బహిష్కరించవలెనను వ్యగ్రతరమైన మాటలు యిక ముందైన వినబడకుండుట భారత దేశమునకు శ్రేయస్కరము.

రెడ్డి సంబంధములు

౧

నిజాములోని దోమకొండ సంస్థాన ప్రభువులగు శ్రీరాజా రాజేశ్వరవర్మ బహద్దరు వారిచే పాకనాడు, మోటాటు రెడ్ల సంబంధ బాంధవ్యములను గూర్చి ప్రకటింపబడిన లేఖ గోలకొండ పత్రికలో నొకచోట ముద్రించియున్నారము. పాఠకులు చిత్తగించెదరు గాక!

శ్రీవారు "మన రెడ్డిజాతి నివాస దేశనామములలో వ్యవహరింపబడినను మొత్తముపై రెడ్డిజాతి యంతయు నొకటియే యనుటకు సందియము లేదు. రెడ్డిజాతిలో నాచార కర్మలయందు సమాన స్థితిగల పాకనాడు, మోటాడు అను నిరు తెగల రెడ్డివారికి భోజనములుండియు సంబంధము లేకుండుట కేమి కారణము?" అని తమ యభిప్రాయమును వెల్లడించి ఈ ఇరుతెగల సంబంధములను గురించి రెడ్డి యభిప్రాయముల నియ్యవలయునని ఆలేఖయందు రెడ్డి మహాశయులను కోరియున్నారు.

ఈ ప్రశ్నను లేవదీసి తగు ప్రయత్నము చేయుచున్న శ్రీరాజా రాజేశ్వరవర్మ బహద్దరు వారెంతయు వందనీయులు. వీరికృషిని మేము ప్రశంసించుచున్నారము.

కాని మాకుగల సంకోచములనుదెలుప నిచ్చగించుచున్నారము, పాఠకులీ విషయములగూర్చి గ్రహింతురు గాక!

"రెడ్డి జాతియంతయు నొకటియే" యని అనుచు పాకనాడు మోటాడు తెగలకే సంబంధము లనుటలో విశేషమేమి?

పాకనాడు, మోటాడు అను ఇరుతెగలకు భోజనము లుండుటయే కారణమన్న—భోజన ప్రతిభోజనములు ఈ శాఖలకును మఱికొన్ని యితర శాఖలకును గూడ గలవు. వాని మాటయేమి.

ఆచార కర్మలయందు సమాన స్థితియే కారణమన్న—ఆచార వ్యవహారములందు పాకనాడు, మోటాడు శాఖలతో సమాన స్థితినుండి పంట, పాకనాడు, కోడిద, భూమంచి, నెలనాటి, దేశాయూరు గోన, మొదలగు శాఖ లెన్నియో గలవు. వీరి గతియేమి?

జాతి మొత్తమున ప్రధానాభిప్రాయము నెత్తి గతుల తారతమ్యములనుబట్టి వేరుపడిన నాయందుమా వీరందరినిట్టి పర్యాలోచించి తగు సంబంధముల నెలకొలుపు వీరి మనుజుల సంస్కరింప దలచినచో మొత్తమన్ని తెగలను కలుపజూచుటయే శ్రేయస్కరము.

అయితే జాత్యంతరమును సంబంధించిన ఈ సమస్య ఒకరిద్దరు పరిష్కరింప వీలుకానిది. పలువురు ప్రముఖులు అంగీకరింపవలయును. వారే ముందంజవేసి శాఖాంతర సంబంధములను జేసికొని బీదవారలకు మార్గదర్శకులు కావలెను.

కావున ప్రతియొక్కరును శాఖ సమ్మేళనమును గురించిన తమ యభిప్రాయములను త్వరలో వెల్లడించి రెడ్డిజాత్యభివృద్ధికి తోడ్పడ గోరుచున్నాము.

(రెడ్డి రాణి)

వివిధ విషయములు

నీలువిగ్రహ సత్యాగ్రహము నిలిపివేయుట

నీలువిగ్రహ సత్యాగ్రహ నాయకుడగు ఎస్. మూర్తిగారు కొందఱు పవిత్రోద్యమమున వదలి ప్రవేశించి అవమానమునకు [illegible] ఆటంకములు చేసి దుర్వ్యయము చేయుచున్నారని యు. మహాత్మాగాంధిగారి [illegible] చెప్పుచున్నారనియు, కనుక యుద్యమమును గుంటూరులో ఆపివేసినటుల ప్రకటన గావించిరి.

రాయలు కమిషను విశ్వాసరాహిత్య తీర్మానము

భారత శాసన సభయందు టి. సి. గోస్వామి గారు తీర్మాన ముపపాదింప నోటీసు యిచ్చియు న్నారు.

నెల్లూరు సహాయము.

మద్రాసు ప్రభుత్వము వారిచే ఇదివఱకో పది వేల రూపాయిలు మంజూరు చేయబడినవి. ఇప్పుడు మద్రాసు గవర్నరుగారు నెల్లూరు సందర్శించి ఏడు వేల రూపాయిలు దానము చేసిరి.

పెషావరులో హిందువులు తిరిగి వచ్చిరి

పెషావరును వీడిన హిందువులును, సిక్కులును, మరలవచ్చి నివాసము లేర్పరచు కొనుచున్నారు. ఇటీవల హిందువులు సిక్కు ప్రముఖులకును, మహమ్మదీయ పెద్దలకు సంధి కుదిరినది.

సర్ జాన్ సైమనుగారు

రాయలు కమిషను అధ్యక్షులగు సర్ జాన్ సైమనుగారు స్పెన్ వాలీ (Spen valley) లిబరల్ ఫెడరేషన్ అధ్యక్షులకు లేఖ వ్రాయుచు, తాను హిందూస్థానమునందలి పరిస్థితులను గూర్చి తెలిసికొని, పరిశీలించి నిష్పక్షపాతముగ నివేదించెదనని, హిందూ దేశమునకు సాధ్యమగునంత మేలు చేయూహ్యగల దనియు తెలిపెను.

రాయలు కమిషను సభ్యులు

రాయలు కమిషను సభ్యులు హిందూస్థానము నకు వచ్చునపుడు [illegible] ఇంగ్లండులో ఒక పార్టీ యొసగిరి, [illegible] పార్లమెంటు. సమావేశమగును కట.

అలీగఢ విశ్వవిద్యాలయపు కమిటీ

కమిటీ సభ్యులు విచారణ ముగించిరి. సభ్యుల లో నొకరగు సర్ [illegible] అయ్యరుగారు సభలో ఇంగ్లండుకు పయనమగుదురు.

శ్రీనివాస అయ్యంగారు ఖండించిరి

కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీమాన్ శ్రీనివాస అయ్యంగారు జిన్నా సాహెబు అందరు నాయకుల సమావేశమును సమ్మతించు చున్నామనియు, కాని బొంబాయికి రాజాలమనియు, రాయలు కమిషన్ బహిష్కరించు సర్వరాజకీయపక్షముల సభను నిశ్చయించవలయునని జిన్నా సాహెబు సూచించినట్లు బహిష్కరణ సభయైనచో తాము హాజరగుదుమని యు, తంతినంపిరి.

[illegible] కాంగ్రెసు కార్యనిర్వాహక సభ

వెస్ట్ మినిస్టరు కాంగ్రెసు సభ [illegible] సమావేశము జరగనని. రాయలు కమిషను భారతీయులు బాధలను [illegible] తీర్మానించబడెను.

ప్రథమ భారతీయ ఉపన్యాసకుడు

సంయుక్త రాష్ట్రముల శాసనసభ సభ్యుడగు షఫాతు అహమదుఖాన్ సాహెబ్ కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయమున హిందూదేశ చరిత్రయందలి [illegible] మును గూర్చి యుపన్యసించిరి. ఈ విశ్వవిద్యాలయము వందుపన్యసించుటలో వీరే ప్రథములు.

ఆంధ్ర రాష్ట్రీయ మహాజనసభ

పై మహాజనసభ తొమ్మిదవ సమావేశము అనంతపురమునందు శ్రీమంత పండుగ రాజా వి. ఎ. వి. ఎల్. గారి యధ్యక్షతను ఫిబ్రవరి ౧౧వ తేది సమావేశ మయినది. అధ్యక్షులు ప్రారంభోపన్యాసమునందు దేశభక్తులు [illegible] దేశమునకు అవసరమైన మార్గములు [illegible]. దేశమున కలవర మొందుచున్న ఈ సందర్భమున రాయలు కమిషను సమస్యలు సక్రమముగ పరిశీలించి, మనకు మన [illegible] కలదని భారతీయులకు తెలియజేసెను. స్వరాజ్యము రాజకీయ, పారిశ్రామిక వాణిజ్య విషయములు ప్రస్తుత శాసన సభల మూలమున [illegible] పరిపాలన స్వయంపాలన ప్రవేశము ప్రభుత్వము [illegible] రాజ్యాంగ మంతయు [illegible] కొఱవలయునని తెలిపిరి.

తీర్మానములు — రాయలు కమిషను నెల్ల [illegible] రాజకీయ పక్షముల వారును బహిష్కరింపవలయునని యు, పిలు విగ్రహ సత్యాగ్రహము నిర్బంధింపబడినవారిని అభినందించుచు ఆంధ్రదేశస్థ [illegible] విజయమునకు తోడ్పడవలయునని యు, శాసనసభల కార్యక్రమముల [illegible] సభ్యులు [illegible] యు, స్వరాజ్యమును పరిపూర్ణ [illegible] సామ్రాజ్యముతో [illegible] సంపూర్ణ స్వాతంత్ర్యమే మన ఆదర్శమనియు తీర్మానములు గావింపబడెను.

మహాత్ముని సిలోను పర్యటన

మహాత్మా గాంధీగారు, సతీ సమేతముగ ౧౩ వ తేది కొలంబో చేరిరి. ప్రజలు ఘనముగ స్వాగత మొసంగిరి. నాటకోత్సవము చే అగు వేల రూపాయిలు ఖాదీ నిధికి సొసంగబడినవి. వివేకానంద సంఘము వా రు స్వాగత పత్రము సమర్పించిరి. రెండువేల రూపాయిలు నిచ్చిరి.

గాంధిమహాత్ముని అభిప్రాయము

రాయలు కమిషను గూర్చి మహాత్మ గాంధీగా రని కొలంబోనందు ప్రశ్నించగ వారు తాను నన్ను సిం కాంగ్రెసు అధ్యక్షుని కొసంగితిని వచ్చెదరు. వారొకక్కరే స్వంత అభిప్రాయము తెలుపుటకై కొరగ కమిషను అందరు బహిష్కరించిన ప్రతిష్ఠ ప్రభుత్వము అవలంబించిన పద్ధతికి తగిన జవాబగునని యు, కాని వారి అభిప్రాయమును వాటించుట గూడ దనియు కాంగ్రెసు అభిప్రాయమే ఆదరణీయమని యు సూచించిరి

ఆనకా మోటూరు [illegible]

గాంధీమహాత్ముని న్యాయము

[illegible] మోటార్లతో రాజకీయముల [illegible] నిలబెట్టుకొన్నారు. [illegible] మోటారును [illegible] పంపి మరల చూడవలెనని [illegible]. [illegible] విశ్వవిద్యాలయమునకు [illegible] మహాత్ములవారు [illegible] అపహరించిన [illegible] గూడ [illegible] సంస్థానము [illegible] వ్యాప్తి [illegible] ప్రముఖ [illegible] మహానీయు [illegible] మహాత్ముని [illegible] అభిప్రాయమును [illegible].

మోతీలాల్ నెహ్రూగారి అభిప్రాయము

మతిలాల్ నెహ్రూగారు [illegible] సంపూర్ణముగాని [illegible] అసంతృప్తిని కలిగించదు [illegible] రాయలు కమిషనులో భారతీయులకు స్థానము [illegible] చేయుటయందు [illegible] ప్రభుత్వము [illegible] మూలమున [illegible] రాయలు కమిషనును బహిష్కరింపవలె నని [illegible].

బొంబాయి కమిటీ ఉపోద్ఘాత సభ

బొంబాయి కమిటీ ఉపోద్ఘాత సభ్యుల [illegible] కమిషనుగూర్చి [illegible] అభిప్రాయము ప్రకటించిరి:—

గాంధిగారి [illegible] హిందువులు రాయలు కమిషను బహిష్కరించుటకై ప్రయత్నము చేయుచున్నారు. [illegible] ముసల్మానులు [illegible] సమర్థించ వలయును. గాంధిగారి [illegible] ప్రయత్నించుచున్నారు [illegible] హిందువులు [illegible] బహిష్కరణము [illegible] ముసల్మానులు [illegible] ప్రత్యేక ప్రాతినిధ్యము [illegible] ముసల్మానులు ప్రత్యేక ప్రాతినిధ్య [illegible] కమిషను ద్వారా [illegible] గాంధి [illegible] సాధించ [illegible] ప్రజలలో [illegible] కలహములకు కారణమగునని. కనుక [illegible] కలహములకు కారణములు, [illegible] మొదలునకు నిశ్చయించు చున్నాము.

గోలకొండ పత్రిక

ప్రభవ సంవత్సర కార్తీక బ॥ ౮

బుధ వారము

ఆంధ్రమహాజన సభ

ఈ మహాజన సభ అనంతపురములో శ్రీయుత క. లక్ష్మణస్వామిగారి యాజమాన్యమున సమావేశమయినది. అధ్యక్షుల ప్రారంభోపన్యాసము భావగర్భితమై యొప్పారుచున్నది. ఆంధ్ర మహా సభ ఏర్పడి పదునైదు సంవత్సరములు గడచినను ఆంధ్ర సభల యుద్దేశము పూర్తికానే లేదని వీరు నిరూపించిరి. ఆంధ్ర రాష్ట్ర సమస్య యింకను పరిష్కరింపబడలేదు. చిత్తూరు జిల్లా వారికి గల అభిప్రాయ భేదములు త్వరలో తొలగిపోయి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము జరుగునని తలచెదము. ఈ విషయమై ఆంధ్ర మహా సభ శ్రద్ధ వహించవలసి యున్నది. ఆంధ్రులలో వివిధ రాజకీయ పక్షములున్నను ఈ విషయమై అందరు ఏకాభిప్రాయులై ప్రయత్నించెదరని నమ్మెదము.

రెండవది ఆంధ్ర విశ్వవిద్యాలయము. విశ్వవిద్యాలయ కార్యాలయము స్థాపింపబడి ఒక సంవత్సరము గడచిపోయినను ఇంకను ప్రత్యేక విద్యావిధానమాచరణకు రాను లేదు. విశ్వవిద్యాలయ కార్యస్థానము గూర్చియె తగవులాట జరుగుచున్నది. ప్రతి ప్రాంతమువారును తమ ప్రాంతమునకే కార్యస్థానమున్న గౌరవము లభించవలెనని పోరాడుచున్న వారే కాని మొత్తముపైన అన్ని ప్రాంతముల ఆంధ్రుల అందు చోటులో నుండవలయునని విచారించుటలేదు. ఇక నయినను కాలహరణము చేయక సభ్యులు తగు నిర్ణయము చేయుదురు గాక!

అధ్యక్షులగు లక్ష్మణస్వామి గారు ఆంధ్రోద్యమము ద్వారా గ్రంథాలయోద్యమము విరివిగా వ్యాపించినదనియు, ఇక ముందు ఆంధ్ర వికాసమునకిట్టి సంస్థలే మూలాధారమనియు వాక్రుచ్చిరి. ఆంధ్ర మహాసభ ఆంధ్రుల సర్వతోముఖాభివృద్ధి కొఱకు పాటుపడవలయుననియు, ఆంధ్రుల ప్రత్యేక శక్తులు విజృంభింపవలయునన్న అన్ని విధముల జీవితమునకు ప్రోత్సాహము కలుగవలెననియు, దీనికి జాతీయ వాఙ్మయమవసరమనియు, ఇవి యన్నియు స్థాయి సంఘమువారు పూనుకొనవలయుననియు సూచించిరి.

కొన్ని సంవత్సరముల నుండి ఆంధ్రులు రాజకీయ విషయములందే పాల్గొనుచున్నారు కాని సాంఘిక, వాఙ్మయాభివృద్ధి కొఱకు శ్రద్ధవహించుట లేదు. అందుచే ఆంధ్రమహాసభ నిర్వీర్యమయినది. ప్రతి సంవత్సరము సమావేశములు జరుగుచున్నవి; కాని కార్యాచరణ లేదు. గత వత్సరము మద్దూరి అన్నపూర్ణయ్యగారు కార్యదర్శిగా నియమింపబడుటచే వారు కొంతవఱకు మహా సభా తీర్మానములు ఆచరణకు దెచ్చుటకై ప్రయత్నించిరి. ముఖ్యముగ కార్యదీక్ష కావలసి యున్నది. కనుక స్థాయి సంఘము చేయవలసిన పని యెంతేని గలదు.

ఆంధ్రమహాసభ అన్ని ప్రాంతములలోనున్న ఆంధ్రుల అభివృద్ధికొఱకు ప్రయత్నింపవలయును. రాజకీయ విషయములలో ఒక ప్రాంతము వారికి వేరొక ప్రాంతము వారికిని భేదమున్నను సాంఘిక, ఆర్థిక విషయములలో భేదముండ జాలదు. ఈ సభ చెన్న రాజధానిలోని ఆంధ్రుల కొఱకే ప్రయత్నించినచో అందు విశేషమేమి? ఆంధ్ర దేశములోని కొన్ని ప్రాంతములవారు విద్యాది విషయములలో వెనుకబడి యుండవచ్చును. అంతమాత్రమున అట్టి వారిని వేరు పరచుటకు వీలుండదు. వారి అభివృద్ధికి కూడ మార్గము జూపుచుండవలయును. అప్పుడే ఆంధ్ర మహాసభయనిన ఏ ప్రాంతములో నుండు ఆంధ్రులకయినను గౌరవోత్సాహములు కలుగును. సభానామము, ఉద్దేశము, సార్థకమగును. మహాసభ వారీ విషయమున శ్రద్ధవహింతురా?

అబ్దుల్ రషీదు ఉరితీయబడెను

స్వామి శ్రద్ధానందుని హత్యగావించిన అబ్దుల్ రషీదు ఈ నెల ౧౪ వ తేది యుదయము డిల్లీ సెంట్రలు జేలునందు ఉరితీయబడెను. ముసల్మానులయందలజడి కలిగినది. వారు సెంట్రలు జేలు ముంగిట గుమిగూడిరి. శవమును తమకప్పగించుటకై కోరిరి కాని అధికారులు జేలు యెదుటనున్న కబరస్తాన (శ్మశానవాటిక)యందు సమాధిచేయుటకు తలంచిరి. శవము నివ్వగ ముసల్మానులు యూరేగింపుతో జుమ్మా మసీదునకు గొంపోయిరి. వారు బాకరు పల్లా ఖబరస్తానునందు సమాధి చేయుటకు తలంచినట్లు తెలియవచ్చినది. డిల్లీయందు హరితాళము జరిగినది. హిందువుల యొక్కయు, మహమ్మదీయుల యొక్కయు, దుకాణములు మూయబడినవి. వీథుల మోటారు బండ్లలో సాయుధులగు భటులు తిరుగుచున్నారు

ప్రభుత్వ ప్రకటన

అబ్దుల్ రషీదు బంధువులు శవమును యూరేగించక సమాధి చేయుటకు యికరారు వ్రాసి యిచ్చిరి. కాని బంధువులు శవమును శ్మశానమునకు గొంపోవుటకు సిద్ధపడుచుండ బయటి ముసల్మానులు గూడి శవమును నివ్వబడకై కోరిరి. కాని నిరాకరింపబడినది. గుంపు చెదర గొట్టబడెను. బంధువులు శవమును గొనిపోవుచుండ జనులు నగరము వైపునకు గొంపోవుటకు ప్రయత్నించిరి. పోలీసు వారు శవమును తమ స్వాధీనము చేసికొని బంధువులచే అంత్య సంస్కారములు చేయించిరి. ఇందువలన ఒకడు చనిపోయెను. రక్షకులకు గాయములు తగిలినవి. ౨౮గురు అరెస్టు చేయబడిరి. ౧౪౪ సెక్షను ప్రయోగింపబడినది.

కాంగ్రెసు అధ్యక్షునికి ఇంగ్లండునుండి తంతి

బ్రిటిషు కాంగ్రెసు కమిటీ పూర్వపు అధ్యక్షుడును, ఇండిపెండెంటు లేబరు పార్టీ కార్యదర్శియును, శ్రీనివాస అయ్యంగారికి కేబిలు పంపిరి. అందు వారు నాయకులు ఏక కంఠముగ రాయలు కమిషను బహిష్కరించినందున చాల గౌరవము కలిగినదనియు, వివిధ యుద్దేశములు గలవారును తమ తమ సాంఘిక భేదములు విడనాడి ఒకటే కాంగ్రెసునందు చేరు అవసరము కలిగినదనియు, జాతీయోద్యమ చరిత్రయందు ఐకమత్యావసరమునకిప్పుడు చాల ప్రాముఖ్య కలిగినదనియు, సూచించిరి. వారు ఇంగ్లండుమూలమున భారత దేశమునకు తమ సానుభూతిని గనపరచిరి

దీనికి ప్రత్యుత్తరముగ జిన్నా సా॥ ఇట్లు టెలిగ్రాం పంపిరి:—

"కమిషను నందు భారతీయులను చేర్చక వారి పట్ల ప్రథమ తప్పు. సమాన హక్కులు. సమాన పద్ధతులు లేని కమిషనునందు యే ఆత్మ గౌరవముగల భారతీయుడును చేరి సహాయమును చూపజాలడు. కనుక ఇండిపెండెంటు లేబరు పార్టీవారికి భారతీయులపైన సానుభూతి కలదేని వారు తమ పార్టీయొక్క సభ్యులని కమిషనునందు పాల్గొనుటను నిరాకరించునట్లు చేయవలయును

స్థానిక వృత్తాంతములు

ఆర్థిక శాఖ

శ్లేగు వలన ఆర్థిక శాఖా కార్యాలయము సోమవారము నుండి ౧౧ గంటలనుండి ౪ గంటల వఱకు తెఱవ బడుచున్నది.

అమరచింత సంస్థానము

శ్రీ నిజాం ప్రభువుగారి ఫర్మానాను ననుసరించి అమరచింత సంస్థానము రాయచూరు జిల్లానుండి మహబూబు నగరము జిల్లాలో చేర్చబడినది. మాలు, పోలీసు, శాఖల వ్యవహారములు రాయచూరునకు బదులు మహబూబు నగరము నందే జరిగినట్లు న్యాయశాఖ (అదాలత్) వ్యవహారములు కూడ మహబూబు నగరమునందే జరుగుటకు హైకోర్టుచే ఆజ్ఞాపింప బడినది. కాని ఇంతవఱకు రాయచూరు జిల్లా కోర్టులో సంస్థానము యొక్క ఏ అభియోగములందు సాక్ష్యము గైకొన బడినదో అట్టివి రాయచూరు నందే తీర్పు గావింప బడును.

పురపాలక సంఘ ఉపాధ్యక్షుడు

మ. రా. వెంకట రామారెడ్డి కొత్వాలుగారు పురపాలక సంఘమునకు కొక సంవత్సరము (ఫస్లి ౧౩౪౭ ఫ) ఉపాధ్యక్షులుగ నియమింప బడిరి.

పూనా సైనికాధికారుల భవనములు

పూనా సైనికాధికారుల కొఱకు భవనములు నిర్మించుటకై బొల్లారమునందు రాయ పురుషోత్తం ప్రసాద్‌గారి జాగీరునుండి ౫ యెకరములు ౧౪ గుంటల భూమి గైకొన బడినది. దీనికి గాను ౫,౪౩౩ లు భూమ్యాదాయ శాఖయొక్క ఖావ్రునియాత్ సేగాలో భాగింప బడును.

కరీంనగరు నాజం అదాలత్

మౌల్వీ మీరు షౌకతలీఖాన్ సా॥ కు ఆజారు ౨౧ నుండి సెలవొసంగ బడినది. ఆ స్థానమున కరీంనగరు మున్సిఫులగు మౌల్వీ అహమదు హుసేని సా॥ నియమింప బడిరి.

సెలవు

నల్లగొండ మున్సిఫులగు మౌల్వీ మహమ్మదు మొహియొద్దీన్ సా॥ కు డై ౧౫ వ తేదినుండి బహమన్ ౨౬ వ తేదివఱకు ఒకనెల పదిరోజుల సెలవు అంగీకరింప బడినది.

మదర్సె ఆలియా జూబిలీ

రాజాగారి పోషకత్వమున ఈ యున్నత పాఠశాల జూబిలీ యుత్సవము శుక్రవారము నాడు జరుప బడును. అనాడుదయము ౧౦ గంటలనుండి ౫ గంటల వఱకు ప్రాత విద్యార్థులకును, ప్రస్తుతమున్న విద్యార్థులకును క్రికెటు పందెము జరుగును. అనంతరము బహుమానములొసంగ బడును; శనివారమునాడు ౩ గంటలకు స్పోర్ట్సు (Sports) జరుగును. రాత్రి ౮ గంటలకు నిజాం కాలేజీయందు నవాబు హైదరు యారు జంగు బహదురు యాజమాన్యమున సభ జరుగును.

ప్లేగురోగము

ప్లేగురోగమును రోధం చేయుటకు గాను హైదరాబాదు ముంసిపాలిటీ వారు ... రాజ బహదురు ... ౧౫౦౦ గజములను, భూమి ... తీసికొనిరి. ఈ రూపాయలు ఖావ్రునియాత్ సేగా ... వారికి పంచియివ్వ బడును.

ప్లేగు రిపోర్టు

హైదరాబాదునందు డై ౯ వ తేదీ ౯ గురు వ్యాధిగ్రస్తులయి ౧౧ గురు మరణించిరి. హాస్పిటల్సునందు ౧౫౦ మంది యున్నారు.

సికింద్రాబాదునందు ౯ గురు వ్యాధిగ్రస్తులయి ౯ గురు మరణించిరి. బొల్లారమునందు ౧ వ్యాధిగ్రస్తుడయి, ౧ మరణించెను. ఈ తేదీవఱకు ౨౭౭౬౭ గురికి టీకాలు వేయబడినవి.

వరంగల్లు సెషన్సు జడ్జి

మౌల్వీ హాజీ మహమ్మదు రఫీ సా॥ ఉద్యోగ కాలపరిమితి యింకొక సంవత్సరము ఇస్ఫందారు నెల ౨౪ తేదీనుండి ౧౩౪౮ ఫ ఇస్ఫందారు ౨౩ తేదీ వఱకు హెచ్చింపబడినది.

నజంజమియ్యతు అధ్యక్షులు

నవాబు నుసరత్ నవాజు జంగు బహదురు రెండు నెలల సెలవుగైకొని అజ్మీరు షరీఫునకు పోయిరి. వారి స్థానమున ... సా॥ పని చేయుచున్నారు.

రాజకీయ శాఖ

ఈ కార్యస్థానము శ్లేగు వలన ౧౫ వ తేదీ నుండి ౧౧ గంటలనుండి ౪ వరకు తెరవబడుచున్నది.

కాలమాన నివేదిక

నవంబరు ౧౭ వ తేది కంతకును వారమున మహబూబు నగరము జిల్లాలో తప్ప రాష్ట్రమందటను వర్షము కురిసినది. పునాస, వరి, చెఱకు తోటలు ఇంకను జరుగుచున్నవి. ప్రస్తే వేయుచున్నారు. ఫలితము సామాన్యము ... నుండి ౧౬ అణాలవఱకు నున్నది. పశువ్యాధి వ్యాపించెను. వరంగల్లు, మహబూబు నగరమునందు అటటట గలదు. డింగ్యాను జ్వరము నివారణ పనియందు నిత్యము ౧౭ మంది పనిచేయుచున్నారు.

---

౩ వ యాదవ మహాజన సమావేశాహ్వాన పత్రిక

శేపల్లి

శ్రీమత్ ప్రభవనామ సంవత్సర కార్తిక బ ౧౦ లు శనివారం ది (౯–౧౦–౩౭) ఉదయమున ప్రారంభించి మూడునాళ్లు సాయంత్రము వఱకు ... వాడ కాపురస్థులు, మ. రా. శ్రీ కే. లక్ష్మణస్వామి గారి అధ్యక్షత్వమున మహాజన సభ జరుగును గాన తాము దయచేసి సభను జయప్రదము గావించుటకై ప్రార్థితులు. ప్రేక్షక ప్రతినిధులకు ఎల్ల సౌకర్యములున్నియు నాహ్వాన సంఘమువారు యేర్పాటు చేయుదురు.

ఇట్లు,

యాదవ సంఘము, ఎడవల్లి, ౬–౧౧–౩౭ — ఆహ్వాన సంఘాధ్యక్షుడు, అంగిరాల లక్ష్మయ్య.

ఆంధ్ర మహాజన సభ

ఓ. లక్ష్మణస్వామి గారి అధ్యక్షోపన్యాససంగ్రహము

"ఆంధ్రసభలు ఆరంభం కావడానికి మొదటి ఉద్దేశం ఆంధ్రోద్యమంతో కనుపడుతుంది. ఆంధ్రుల ప్రత్యేకమైన అభివృద్ధికి కావలసిన ముఖ్య సాధనాలు నిర్ణయించు కోవడమే ఆంధ్రసభల ప్రధానోద్దేశం. అందులో రెండు సాధనాలు మొదటినుంచి గట్టిగా ప్రజలు కోరుచున్నారు. ఆంధ్రరాష్ట్రము నేర్పరచు కోవడం మొదటి సాధనం. ఆంధ్రవిశ్వ విద్యాలయము నేర్పరచు కోవడం రెండవ సాధన. ప్రభుత్వాలు ఇట్టి విభజన చేయునంత వరకు రాజ్య వ్యవహారాలు మన స్వభాషలో జరుగుట సంభవించదు. ఒక భాష మాట్లాడే ప్రజలు అనేక రాష్ట్రాలుగా యున్నపుడు, అనేక భాషలు మాట్లాడే ప్రజలు యేక రాష్ట్రంగా యున్నపుడు మన దేశములో తప్ప మరెక్కడా కనిపించడంలేదు. ఇతరాభిప్రాయము లెన్నున్నప్పటికీ అభివృద్ధి కోరుచున్న ఆంధ్రులకున్నా ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు వ్యతిరేకంగా వుండడానికి అవకాశం యేమాత్రమున్నూ లేదు. ఆంధ్రదేశములో ... గ్రామాలను కోరడం ... ప్రశ్న నేటిదినం ఒకటి వున్నది అంటే అది సర్వకళాపరిషత్తు విషయంలో యెవ్వరికీ తప్పదు. రాయలసీమాంధ్ర నగరిలో వున్న విద్యలో కొంత భాగమున్నూ అనంతపురములో కొంత భాగమున్నూ స్థాపింపవలసిందే అన్నారు. బెజవాడలో యుండే కార్యాలయాలన్నీ విద్యా వ్యాసంగము జరుగుతూ వుంటే అనంతపురానికి మార్చి ఇక్కడినుంచి సర్వకళాపరిషత్తుయొక్క సమస్తమున్నూ వదులవలసిందన్నారు. విశాఖ పట్టణములో సాంకేతిక విద్యాభివృద్ధి జరుగవలసిన దన్నారు. ... చేసినట్టువంటి తీర్మానము ఆలోచన లేకుండా చేసినదనిగాని విచారణ లేకుండా చేసినదనిగాని అనడానికి రాదు. ఆంధ్ర దేశములోని ... సమారంభముగా ... అనంతపుర ... మీద ౪౦ మైళ్లలో వున్న ఆంధ్రవనిత ... ఆంధ్ర సర్వకళాశాలను ... కవితా కన్యకకు జన్మభూమియైన స్థానములో ... సర్వకళాపరిషత్తు కార్యస్థానానికి తగిన స్థలము. ... విద్యార్థుల వ్యాయామ ... ఆరోగ్యవిజ్ఞాన ప్రచారక మండలులు, వైద్యసహాయ సమితులు, ఊరూరు ప్రోత్సహించుటకు మన దేశమందు ... అవకాశమున్నది. ఆంధ్రుల ప్రత్యేకతను ... ఈ అన్నివిధముల జీవితమునకు ప్రోత్సాహము కలుగవలెను. అన్నిటికన్నా ఆధారం ... తెలుసుకొని ... సాగింపవలెను. ... మన దేశంలో యేమాటకి కోటికి ఒక్కడికి కలిగినా కాని విశేష సంఖ్యాకులకు ఇంకను కలిగి యుండలేదు. నిరంతరమూ సర్వ జీవులున్నూ, కర్మ చేయవలసినదని, కర్మ ఫలమునకు ఆశించకూడదని శ్రీకృష్ణ భగవానుడు నిర్వచించిన గీతా రహస్యాన్ని ... మనసుకు వచ్చేటట్టు మనము ... కార్యాలను తగినంత బలపర్చుకొందుమని నా విశ్వాసము.

గ్రామ సమాచారములు

మెదకు

(స్వంత విలేఖరి)

కుటీల్ర్భూకటి

[illegible]

ఇలు జేరిపడి

[illegible]

పాత తోలగించెదమో

[illegible]

మున్సాబు ... రంగవల్లి

[illegible] (Dustbins) [illegible]

యోగ్యత కేమి

[illegible]

శ్రీ ప్రోత్సాహక ఆంధ్రభాషా నిలయము

[illegible]

ద్వితీయ వార్షికోత్సవము

[illegible]

ప్రథమదిన కార్యక్రమము

[illegible]

ద్వితీయదిన కార్యక్రమము

[illegible]

భారత స్త్రీ రత్నములు

పండిత సుబ్బరామశాస్త్రిగారు

భారత స్త్రీల దివ్య చరిత్రము సారస్వత నిర్మల నభోమండలి నలంకరించు చంద్రికవలె నుండును. ఆర్య విదుషీమణులందరు భారత భూతలమును నలంకరించు దివ్య నక్షత్రములు. వేదమంత్ర రచనయందేమి, వైదిక ధర్మాచరణ యందేమి, రణరంగ నైపుణ్యమందేమి, రాజ్య పాలన దక్షతయందేమి, కవిత్వ, సంగీత, చిత్రలేఖన మున్నగు లలిత కళలయందేమి,

ధనోత్పలం॥ విచింతనే చింతన శక్తిమున్నతాం
విలోకనే లోకన శక్తి ముజ్జ్వలాం
ప్రభాషణే భాషణ శక్తి ముత్తమాం
విభాలయం స్త్రీ విషయైర్న జీయతే॥
(ఉమాసహస్రం)

అనువక్కణించిరి. ,,పూర్వలీలదలచి పొగడిరధిపు'' అనునట్లు జ్ఞాపకోనుటకును, అట్టి దివ్యసంతతి జనించిన స్త్రీలకూడా, అనువంశిక సిద్ధాంత ప్రకారము ప్రాచీనుల గుణ, నయ, వినయ, సౌశీల్యంబులు బడయుచున్నందున సందేహ మేమాత్ర ముండజాలదని నిరూపించుటకును, యీ చిన్న వ్యాసము వ్రాయుచున్నాడను.

భారత స్త్రీలు రచించిన వేద మంత్రములు

విశ్వవారా— ఈయమ అత్రి మహాముని వంశంబున జనించిన స్త్రీరత్నము. ఋగ్వేదములో, ౫వ మండలము, రెండవ అనువాకము ఇరువది ఎనిమిదవ సూక్తము రచించెను.

వాగ్దేవి— ఈమె ఋగ్వేద సంహితను ౧౦ మండలము ౧౨౫ సూక్తములో ౮ మంత్రములను రచించెను.

అపాలా— ఈమె ఋగ్వేదములో ౮ మండలము ౯౧ సూక్తములో ౭ మంత్రములను రచించెను.

లోపాముద్ర— ఈమె అగస్త్యమహాముని పత్ని. విదర్భరాజ పుత్రి. ఋగ్వేదము ౧ మండలము ౧౭౯ సూక్తములో రెండు ఋక్కులను రచించెను.

అదితి— ఈమె కశ్యప మహర్షి పత్ని ఋగ్వేద సంహిత ౪ మండలము ౧౮ సూక్తములో ౩ ఋక్కులను రచించెను.

యమీ— ఈమె ఋగ్వేద సంహిత ౧౦ మండలము ౧౦ సూక్తములో ౭ మంత్రములను రచించెను.

ఊర్వశి— ఈమె అప్సరస్త్రీలలో అగ్రగణ్యురాలు ఋగ్వేద సంహిత ౧౦ మండలము ౯౫ సూక్తములో ౬ మంత్రములను రచించెను.

శశ్వతీ— అంగిరసుని పుత్రి. అసంగరాజు పత్ని ఋగ్వేద సంహిత ౮ మండలము ౧ సూక్తములో ౩౪ వ మంత్రమును రచించెను.

ఘోషా— ఈమె ఋగ్వేదము ౧౦వ మండలము ౩౯–౪౦ సూక్తములను రచించెను.

సూర్యా— ఈమె ఋగ్వేదము ౧౦వ మండలము ౮౫ సూక్తములను రచించెను.

శ్రద్ధ— ఈమె ఋగ్వేదము ౧౦వ మండలము ౧౫౧ సూక్తము రచించెను.

జుహూ, ఇంద్రాణీ, శచీ, గోధా— వీరలు వరుసగా ఋగ్వేదము ౧౦వ మండలము ౧౦౯, ౧౪౫, ౧౫౯, ౧౩౪ సూక్తములను రచించిరి.

ఈలాటి పట్టిక శ్రీవిద్యానిధి, కాముపల్లి, రామదాస కవిగారిచే సేకరింపబడి సుజ్ఞాన చంద్రోదయము రెండవ భాగములో కర్నాటక భాషలో ప్రచురింపబడినది.

వేదములు అపౌరుషేయములని చెప్పంబడినది. కావున పై చెప్పిన్న స్త్రీ రత్నములు ఆయా మంత్రములను రచించిరని చెప్పుటకన్న, వారందరు మంత్రద్రష్టలుగ నుండిరని చెప్ప నొప్పును. మంత్ర ద్రష్టలగుటకు వలయు సాధన, పవిత్రత, సౌశీల్యము లెంత వింతగ భారత నారీలలామలచే అభ్యసింపబడి యుండెనో చదువరులు దీనిచే యూహించు కొనవచ్చును.

వైదిక కర్మలు సలుపుచుండిన భారతస్త్రీలు

ప్రాచీన హైందవ స్త్రీలు అగ్నిహోత్ర సంధ్యావందనాది కార్యములు సమంత్రకముగా నాచరించుచుండిరని శ్రీ భాగవత రామాయణాద్యాది చరిత్రలవలన విదితమగుచున్నది.

శ్లో॥ సంధ్యాకాలమనాః శ్యామా ధ్రువమేష్యతి జానకీ
నదీం చేమాం శుభజలాం సంధ్యార్థే వరవర్ణినీ॥
(సుందరకాండ ౧౪ సర్గ)

వనితామణులలో శ్రేష్ఠురాలైన జానకియు, సంధ్యా కాలమప్పుడు ఈ నిర్మల జలవాహినియైన నదికి సంధ్యా వందనమునకు రానువచ్చును.

పితృ వాక్య పరిపాలనమును చేకొన్న శ్రీరామచంద్రుడు అరణ్య వాసమునకు పోవుటకు ముందు తన జనని ఆజ్ఞ పుచ్చుకొనుటకేగిన సమయమునందు శ్రీ కౌసల్యాదేవి ఏమి చేయుచుండెను.

శ్లో॥ కౌసల్యాపి తదా దేవీ రాత్రిం స్థిత్వా సమాహితా
ప్రభాతే చాకరోత్పూజాం విష్ణోః పుత్రహితైషిణీ॥
సా క్షౌమవసనా హృష్టా నిత్యం వ్రతపరాయణా
అగ్నిం జుహోతి స్మ తదా మంత్రవత్కృతమంగలా॥
ప్రవిశ్య తు తదా రామో మాతురంతఃపురం శుభం
దదర్శ మాతరం తత్ర హావయంతీం హుతాశనం॥

కౌసల్యాదేవి తన పుత్రునికి ఎచ్చటను హాని కలుగకుండ నుండుటకై రాత్రియంతయు వ్రతాచరణములోనుండి ప్రాతఃకాలము కాగానే శ్రీవిష్ణువును పూజించుచుండెను. మరియు పరిశుభ్రమైన వస్త్రములను ధరించి, మంత్రముల నుచ్చరించుచు అగ్నిలో ఆహుతులను సమర్పించుచు వ్రతము నాచరించుచుండెను.

రణరంగ శాస్త్రోపాధ్యాయులుండిరన్నందుకు శ్రీకృష్ణుని పత్ని సత్యభామ చరిత్రయు, లలిత కళాభిజ్ఞులుండిరన్నందుకు విరాటరాజపుత్రి ఉత్తర చరిత్రము చాలదా!

ఇకను నేకాదే శ్రీదేవీ స్వరూపులనెంచిరి.

"The hand that rocks the cradle, rules the world"

బిడ్డతొట్ల నూపుచున్న హస్తములు జగత్తునే పరిపాలించగలవు అని పెద్దలు చెప్పుచున్నారు.

శ్రీమహాభాష్య అ ౪. పా ౩ సూ ౨౨ లో.

,,ఉపేత్యాధీయతేఽస్యా ఉపాధ్యాయీ ఉపాధ్యాయా''

ఏ స్త్రీ యొద్దపోయి చదువుకొనుచున్నారో ఆ స్త్రీ ,,ఉపాధ్యాయీ'' అని పలువబడును.

,,ఆపిశలమధీతే బ్రాహ్మణీ ఆపిశలా బ్రాహ్మణీ
కాశకృత్స్నినా ప్రోక్తా మీమాంసా కాశకృత్స్నీ
తామధీతే కాశకృత్స్నా బ్రాహ్మణీ''
(అ ౪ పా ౧ సూ ౧౪)

,,ఆపిశాలి'' అను గ్రంథమును చదివిన స్త్రీ ,,ఆపిశలా'' అనియు, కాశకృత్స్నమను మీమాంసా శాస్త్రమును చదివిన స్త్రీ ,,కాశకృత్స్నా'' అని పిలువబడుచుండిరి.

ఈలాటి ఆధారములచే భారత స్త్రీలలో Masters of art and literature కళాకోవిదులగు విదుషీమణులుండిరని విశదమగుచున్నది.

అనువంశిక సిద్ధాంతము (Law of Heredity) ప్రకారము అట్టి మహాజ్ఞాన విశారదుల సంతతికి చెందిన భారత స్త్రీ రత్నములు, కాలదోషము చేత పూర్వమందినంత నేటికిగూడ తమ మాతామహుల యొక్క విజ్ఞానమును బడసియే యున్నారనుట నిర్వివాదాంశము.

శ్రీమతి బండారు అచ్చమాంబ గారిచే రచింపబడిన ,,అబలాసచ్చరిత్ర రత్నమాల'' యను గ్రంథములో నారీమణుల దివ్యచరిత్రము లెన్నియోవి కలవు. ఇదియు ఆంగ్లచరిత్రకారులను మాక్మిలన్ దొరగారు కూడా వారి హిందూదేశ వీర చరిత్రలో అనేక వీర మాతల చరించి మహా వైభవముగా ముద్రించియున్నారు. కావున నేటిదినము ఒక ఆంగ్లమునుండి భారత నారీమణుల గురించి వ్రాసిన ప్రగల్భ వ్రాసినంతనే మన దేశీయులు వెలవెల బోనక్కరలేదు. ఆర్య విదుషీమణుల మానము కాపాడు విషయమై ఉద్రేకము జెంది పురుషు లెంత వహించుకొని వచ్చినను పరిహాసాస్పదమే యగును. ఒక గృహిణి యొక్క మానము తాను గాక మరొక్కరు కాపాడగలరా? అట్టులనే భారత మాతల మానధనము చక్కగ కాపాడు కొనగలరు.

విశేషములు

సూర్యమండలము నుండి యీ క్రింది నక్షత్ర మండలము లొక్కొక్కటి యెంత దూరముండునది తెలుపబడును.

బుధుడు...	...	౩ కోట్ల ౬౦ లక్షల మైళ్లు
శుక్రుడు...	.	౬ ,, ౭౨ ,,
భూమి .	...	౯ ,, ౩ ,,
మంగళ నక్షత్రము	౧౪ ,,	౧౨ ,,
బృహస్పతి	... ౪౮౩ ,,	౨౫ ,,
శని ...	...౮౮౬ ,,	
యురేనస్	. . ౧౭౮౨ ,,	౫౩ ,,

మఱియు నీ క్రింది నక్షత్రములు సూర్యునిచుట్టు పూర్తిగా ప్రదక్షిణము చేసి వచ్చుటకెన్ని దినములు పట్టునో యీ క్రింద చూపింపబడును

శుక్రుడు. .	...	౨౨౫ దినములలో ప్రదక్షిణము చేయును.
బుధుడు.	...	౮౮ ,,
భూమి .	...	౩౬౫¼ ,,
మంగళ . .	...	౬౮౭ ,,
బృహస్పతి	...	౪౩౩౩ ,,
శని . .	...	౧౦౭౫౯ ,,
యురేనస్	...	౩౦౬౮౭ ,,

ప్రపంచముయొక్క వైశాల్యము ౧౯ కోట్ల ౬౯ లక్షల ౪౦ వేల నాలుగు వందల చదరపు మైళ్లు మిగిలి వైశాల్యము సముద్రమునది.

హిందూ మహా సముద్రము ౨౩ వేల అడుగుల లోతు ఉన్నది.

ప్రపంచమంతటను ఎత్తైన శిఖరము హిమవత్పర్వతమందలి ఎవరెస్టు శిఖరము. ఇది ౨౯౧౪౧ అడుగుల యెత్తున్నది.

స్త్రీల కొఱకు గడియారము

కోరియా దేశమున నొక పెద్ద గడియారము గలదు ఇది నిత్యము రెండు సార్లు మ్రోగును. ఉదయము ౭ గంటలకు, సాయంత్రము ౯ గంటలకును. ఆ దేశములో స్త్రీలు ఉదయము ౭ నుండి సాయంత్రము ౯ గంటలవరకు యింటి నుండి వెలుపలికి రాగూడదని శాసనము గలదు.

మోటారు బండ్ల సంఖ్య

బ్రిటను దేశమున ప్రస్తుతము ౧౭ లక్షల మోటారు బండ్లు గలవు

ఆహారములేక నుండగల జీవులు

కప్పలు ఆరు నెలల వఱకు ఆహారము లేక జీవించగలవు సర్పములు రెండు సంవత్సరముల వఱకు నుండగలవు

చేపల వ్యాపారము

బ్రిటనువందు ౫౦ వేల జనులు సముద్రములలో చేపలు పట్టి జీవించుచున్నారు. వీరు ప్రతి సంవత్సరము పట్టు చేపల విలువ ౧౫౬౦ లక్షల రూపాయలు.

మనుజుని సగటు జీవితము

జెనీవా విశ్వవిద్యాలయమునందొక పండితుడు మనుజుని యొక్క సగటు జీవితము ౭౦ సంవత్సరములని లెక్కించినాడు. దానినితడి విభాగించియున్నాడు:—

నిద్ర ...	...	౨౩ సం|| ౪ మాసము
పని ...	...	౧౯ ,, ౭ ,,
షికారు ...	...	౯ ,, ౪ ,,
భోజనము ..	...	౬ ,, ౨ ,,
పర్యటనము	...	౬ ,,
వ్యాధి ...	...	౪ ,,
శృంగారించుకొనుట...		౨ ,,

జూదము

చీనా దేశమునందు జూదమాడు ఆచారము విశేషముగ గలదు. చీనావారు పెళ్లి జుట్టును, చేతి వ్రేళ్లను కడపందెమునందు బెట్టెదరు.

రైల్వే టికెట్లు

లండను నగరమున ప్రతినిత్యము ౩౫ లక్షల టికెట్లు అమ్ముడు బోవును. రైల్వేకంపెనీవి ౪౨ కేంద్రములున్నవి. ఉదయమునే కేంద్రములకు టికెట్లు పది మోటారులలో నింపి పంపబడును.

బ్రాహ్మణులకు సువర్ణదానమెందుకు?

పూర్వపు నాణెముల జూచిన దక్షిణ హిందూస్థానములో బంగారు నాణెములే విశేషముగా దొఱకు చున్నవి. అవిపావు గ్రెయిను (1/4 grain) తూకము నుండి ౬ గ్రెయినులు వరకుండెడి రకరకములు దొఱకుచున్నవి ఈ చిన్న చిన్నవి విశేషముగా బ్రాహ్మణులకు దక్షిణ యిచ్చుటకుపయోగించుచుండిరట అయితే బంగారమేయేల యివ్వవలెను వెండి రూకలు దానము ఇవ్వకూడదా యని ప్రశ్నించిన దానికి నిషేధమున్నది. బంగారు దానమే శ్రేష్ఠమని బ్రాహ్మణులు చెప్పినారు. ఎందుకన అన్నిలోహముల పైకి సువర్ణమే కదా విలువ గలది. మఱి అన్ని వర్ణముల పైకి బ్రాహ్మణ వర్ణమే కదా చాతుర్యము గలది! అయితే మన పూర్వులవారిక చెప్పినవాతనే నమ్మువంతటి మూఢులుకారు. వారికి శాస్త్రప్రమాణములు కావలెను కావున దీనిని గుఱించి యొక యితిహాసమిట్లు చెప్పుచున్నది.

పూర్వమొకసారి దేవదానవులు కలసి సముద్రుని నిర్బంధించి యతని దగ్గఱ బంగారు, రత్నములు, ముత్యముల లాగుకొనిరి ఆ బంగారు నంతయు దేవతలు దుర్బుద్ధిచే తమ దాయాదులగు రాక్షసుల కివ్వకూడదని తలచి దానిని అగ్ని దేవుని దగ్గఱ దాచి పెట్టిరి. రాక్షసులకు కోపమువచ్చెను యుద్ధముచేసిరి అందు దేవతలే జయమొందిరి పిమ్మట దేవతలు తమ నిక్షేపము నిమ్మని అగ్ని దేవుని నడిగిరి. అగ్ని దేవునికి గూడ దుర్బుద్ధి పుట్టెను. „బంగారు నా దగ్గఱలేదు" అని యెగుర గొట్టెను దేవతలకు చాల కోపమువచ్చి యతనిని చావమోదిరి అతడు రోదనము చేయుచు భూమండల మంతట సంచరించెను. అతని కన్నీరు పడిన చోటున నంతయు వెండిగా మారెను."

ఇందు వలననే యెప్పుడైన వెండిని బ్రాహ్మణులకు దానము చేసిన వతని యింటిలో నొక సంవత్సరములోపల రోదనము కలుగునట! ఈ యపవాదము వలన భయపడియే బ్రాహ్మణులకు రాజులు మున్నగు వారు సువర్ణదానము చేయ మొదలిడిరి

అయితే యింత వెలగల లోహమును నెట్లు దానము చేయవలెను కావుననే చాల చిన్న చిన్న నాణెములుగా జేయించిరి. ఈ నాణెములకు నేలపై పార వేసినను వెదకి పట్టుట కష్టము. అంత చిన్నవి.

వెలమ వసతి గృహము

కరీము నగరము

అక్టోబరు ౨౧ వ తేదిన సాయంత్రము ౫ గంటలకు మ. రా. శ్రీ జన్నారెడ్డి వేంకటనరసింహ చొక్కారావు దేశముఖ్ మక్తేదారు గారును ఖాజా జగిత్యాల మ. రా. శ్రీ వేంకట నరసింగరావు మక్తేదారు. ఇటిక్యాల గారును, మ రా శ్రీ బోయినపల్లి రామగోపాల్ రావు దేశముఖ్ గారును వెలమసంఘము మరియు బోర్డింగు కార్యదర్శులగు మ రా శ్రీ నరసింహారావు దేశముఖ్ గారును. మ రా. శ్రీ ఒంటెద్దు జగన్నాధ రావుగారు. రాజశ్రీ పోతనాని నరసింగారావు వకీలు గారును, రాజశ్రీ కేశవరావు వకీలుగారును, మరితర వెలమ ప్రముఖులును వసతిగృహమునకు దయచేసిరి. ఈ తరుణము నందే అలీజనాబ్ మొహి తెమీమ్ తాలీమాత్ గారును మొహి తెమీమ్ లోకల్ ఫండుగారును కూడ వెలమ జనసంఘ కార్యదర్శుల ఆహ్వానముపై విచ్చేసిరి

వసతి గృహపు విద్యార్థులు మ. రా. శ్రీ ధర్మ వెంకట చొక్కారావు దేశముఖ్ గారికి పుష్పహారాలంకృతము జేసి తమ వినయ పూర్వక స్వాగత పత్రము సమర్పించుచు బోర్డింగు అభివృద్ధికై వారి తరుణ మవసరమని మనవి చేసికొనిరి పిమ్మట బోర్డింగువైపునుండి సభ్యులందరికి ఉపాహార విందొసంగబడెను, పై మహాశయులందరు మిక్కిలి శ్రద్ధతో సుమారొకర్ధగంట కాల పర్యంతరము బోర్డింగు, పరిసీతులను పరిశీలించి తమతమ సదభిప్రాయములను వెలిబుచ్చిరి.

తదుపరి అలీజనాబ్ మొహితెమీమ్ తాలీమాత్ గారు ఉర్దూ భాషయందు మిక్కిలి సుబోధకముగ సుమారొకర్ధగంట కాల ముపన్యసించిరి మౌల్వీగారు తమ ఉపన్యాసమందు జాతీయ వికాసమును, హిందూ మహమ్మదీయుల పూర్వ విజ్ఞాన ఔన్నత్యములను కొనియాడుచు, ప్రస్తుత దుస్థితులను కనుపఱచుచు ఈ దుస్థితులను బాపుటకై ప్రజలు తమతమ సంఘ విద్యాభివృద్ధికై తమంతట తామే ప్రయత్నించ వలయుననియు, ఇట్టిదైన వసతి గృహములు దేశమునకెంతయో లాభకరమనియు, ఇందు విషయమున పాశ్చాత్య జాతులు మన కాదర్శప్రాయములని నిరూపించుచు బాలురకు విద్యార్థి ధర్మముల గురించి విపులముగా బోధించిరి. మొహి తెమీమ్ సాహెబ్ గారు వెలమ జాతీయ విద్యాభివృద్ధికై పాటు పడుచున్న ఈ వసతి గృహమును సందర్శించి కొద్ది కాలములోనే ఈ మాత్రమభివృద్ధియైనందులకు తమ సంతసమును వెలిబుచ్చుచు, యితర సంఘములవారికి ఇది ఆదర్శనీయమైనదని చెప్పుచు, తమ యుపన్యాసమును ముగించిరి.

పిమ్మట సంఘ కార్యదర్శి యగు మ. రా. శ్రీ వేనేపల్లి నరసింహారావు దేశముఖ్ గారు సభ్యుల కందరికి కృతజ్ఞతా వందనము లర్పించిరి. ఇంతటితో సభ ముగిసెను.

ఇట్లు
సుబ్రహ్మణ్యము
వ్యవసాయకుడు

కాకతీయ గ్రంథమాల

వరంగల్లు

ఈ గ్రంథమాలలోని ప్రథమ సంవత్సర ప్రచురణములగు వసుంధర (నవల) ఆంధ్ర మంత్రులు (చరిత్రము) విక్రమోర్వశీయము (ప్రబంధము) మా చందాదారులకు జనవరి ౧ వ తేదినుండి పంపుచున్నారము. ప్రవేశ రుసుము పోస్టేజి గలసి మూడు పుస్తకముల వెల రు ౩-౦-౦ లు మాత్రమే కలవు చందాదారులు కాదలచినవారు ఆలసించినచో నిరుత్సాహ పడవలసివచ్చును. శేషాద్రి రమణకవుల గ్రంథములన్నియు మాకార్య స్థానములో దొరకును.

దేవులపల్లి వేంకటాచలపతిరావు

మేనేజరు

సులోచనములు.



మన దేహమునకు మొదటి అలంకార వస్తువేది ఈ సంగతి మీరెప్పుడైన యోచించితిరా. అట్టిముఖ్యవస్తువు రోగ నివారణకై దోష నివారణకై గాంచుట మనకు యెల్లరకు విశదమే గదా.

అవి మీయారోగ్యమునకెంత హేతు భూతమో ఆలోచించితిరా? అట్టి కన్నుల యందెట్టి రోగముండినను హాళ్వారము పందించునటువంటి అతిత్వరగ నలిని పోవుట, పోటు, నీరు కారుట మొదలగు రోగములను నిర్మూలించు మందు యేది? ఈ రోగములు రూపుమాపు చరక సంహితలో చెప్పిన శాస్త్రోక్త ప్రకారము సులోచనములు మావద్ద వజ్రపురాళ్లతో దొరుకును.

రావల్ సులోచనములు కంపెని,
జేమ్సు స్ట్రీటు, సికింద్రాబాదు.

విండిలు

తెనుగు సనాతన ధర్మము	వెల.	1-0-0
,, సనాతన ధర్మ టీకక	,,	0-1-0
(హరలాలు చిత్రకథలు)	,,	1-0-0

ములుగు వేంకటరమణయ్య,
ఖమ్మంమెట్టు (నిజాం).

విత్తనములు



మొలకలు

టమాట

పలువిధములైన ఓనిన్, గోబి, పెద్ద మిరపకాయ, గోబిపువ్వు, వంకాయ, మొక్కజొన్న, నోలు కోల్, బెండకాయ, బటాని, టమాట యింక ఇతర కూరగాయ, పుష్ప విత్తనములు మరియు మొలక అమ్మెదము తోటలుంచేయు విధములు తెలుపుదుము. వృక్షముల గూర్చి సలహానిత్తుము వెలలు తెలుపు పట్టిక ఉచితము.

ఎం. ఆర్. సిద్దరామయ్య ఎఫ్ ఆర్ ఎచ్ ఎస్ (లండన్)
తోటవ్యవసాయ నిపుణుడు
రాయల్ హార్టికల్చరల్ ఇనిస్టిట్యూట్,
బులెటిన్ ఆఫీసు సమీపము,
౧౫౧ జేమ్సుస్ట్రీటు, సికింద్రాబాదు

కేంద్రసంఘమున దొరుకు పుస్తకములు.

నిజాం రాష్ట్రాంధ్రులు	వెల రు	౧కి ౩-౦	ప్రతులు
నిజాంరాష్ట్రాంధ్రుల అభివృద్ధి మార్గములు	,,	౨౪	,,
నిజాం రాష్ట్రముయొక్క జన పరిగణన (మర్దుంషుమారి)	,,	౧౨	,,
నల్లగొండ జిల్లాలో ఆంధ్రసభలు ౧ భాగము	,,	౧౬	,,
నల్లగొండ జిల్లాలో ఆంధ్రసభలు ౨ భాగము	,,	౧౬	,,
విద్యావిషయిక సభలనుగూర్చి హైకోర్టు తీర్పు (ఉర్దూ)	,,	౧౬	,,

ఈ గ్రంథములు నిజాం రాష్ట్రములోని ప్రతి యాంధ్రుడును చదివి తీరవలసినవి వెంటనే వ్రాయుడు.

మాడపాటి హనుమంతరావు
కార్యదర్శి „ఆంధ్రమటీరము" రెసిడెన్సి హైద్రాబాదు

రయ్యత్

(ఉర్దూ వార పత్రిక)

ఆజారు ౨౮ వ తేది మొదలుకొని ప్రతి గురువారము హైద్రాబాదునుండి వెలువడును ఇందు దేశ వాసుల కనుకూలములగు నైతిక, సాంఘిక, విషయములను ముఖ్యముగా రాజకీయ విషయములను, సమయానుకూలమగు యోగ్యమగు చిత్రములను, ముద్రింపబడును డబల్ క్రౌన్ సైజున ౧౬ పేజీలతో నుండును సం॥ చందా రు ౬-౦-౦ లు.

మేనేజర్ రైయతు కార్యాలయము
గ్రూపు బజారు
హైద్రాబాదు దక్కన్

ఉపయోగించుడు

"ఇలియాస్ కంపెనీ"

మొత్త హిందూ దేశమందు మిక్కిలి ప్రశంసింపబడిన, మేలైన, మంచి సువాసనగల, అన్నిరకముల తేయాకు, తేయాకుపొడి ప్రతి దుకాణమునందు దొరకును.

ఏజంటు—గోకుల్దాసు మాల్జీ
౨౫౨౫ తాహారిస్ట్రీటు సికింద్రాబాదు (దక్కన్)
జగత్ప్రసిద్ధి చెందినది రిజిష్టరు చేయబడినది.

నా. గౌరీశంకరవర్మ అండు కో

మావద్ద సంస్కృతాంధ్ర గ్రంథములును వైదిక, జ్యోతిష, వైద్య, నాటక, పద్య కావ్యములును, ఇంగ్లీషు, ఉర్దూ, స్కూలు పుస్తకములును, సమస్త గ్రంథములును దొరుకును, పుస్తకములను వి. పి. గా, పంపగోరువారు సగము సైకము ముందుగ మనియార్డరు ద్వార పంపవలయును. పుస్తకములకు వ్రాయువారు జవాబుకొరకు వ్రాయవలయును. జవాబు కోర్దు వ్రాయనివారలకు జవాబు వ్రాయబడదు.

ఆంధ్ర బుక్కు డిపో,

౨౬౬, రెసిడెన్సి పెద్దగడియారం పోస్టు దగ్గర
హైద్రాబాదు దక్కన్.

అమృతాంజనము.



అన్ని నొప్పులకు వజ్రాయుధము.

చక్కని డబ్బీ సీసా ... ౧కి రు. ౦-౧౧-౦

డజను డబ్బీలు ... రు ౬-౮-౦

అమృతాంజనము డిపో
౬, ౭ తంబుచెట్టివీధి, మద్రాసు.
౧౧౯ షేరిరోడ్డు, బొంబాయి.

REG. No. N. 45 REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కను.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధ సంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి ప్రతి ౦-౧-౪

STAMP.

Printed and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn.